19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 23 జూలై 2025 పేజీలు : 8

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన చేసిన సుడా చైర్మన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 22**

అనారోగ్యంతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సుడా కార్యాలయంలో లబ్ధి దారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు నరేందర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు వివిధ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధిచేకూరేవిధంగా కృషి చేస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో మంద మహేందర్, సర్దార్ని దర్శన్ కౌర్,ఆస్మా సుల్తానా,మహమ్మద్ యూసుఫ్,షమీనాబేగం,గాజుల తిరుపతి తదితరులు ఉన్నారు.

### బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే

# కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**-మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా.....**

**-పెద్దపెల్లి జిల్లాలో ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరు కి కృషి చేస్తా....**

**-ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల మంత్రి అట్లూరి లక్ష్మణ్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22.:**

మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని, తెలంగాణలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల మైనార్టీల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం పెద్ద పెల్లికి చెందిన ప్రముఖ మైనార్టీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ నివాసంలో మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు తో కలిసి అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి అడ్లూ రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రం తన పుట్టిన స్వస్థలం అని ఇక్కడికి వస్తే కుటుంబ సభ్యుల మధ్య వచ్చినట్టు ఉందని, ప్రముఖ మైనార్టీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ తనను సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుతానికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మైనార్టీల జనాభా అధికంగా ఉందని, త్వరలోనే తప్పకుండా పెద్దపెల్లి లో మహిళా డిగ్రీ కళాశాల, మైనార్టీ షాది ఖానా, మైనార్టీ గ్రంథాలయం ఎమ్మెల్యే విశారమణారావుతో కలిసి ముఖ్యమంత్రితో చర్చించి మంజూరు అయ్యేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ యువతకు మీర్జా అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ గత ఐదు సంవత్సరాల నుండి నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ తాను గెలిచినప్పటి నుండి మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్నానని,

- 2లో

### భూతగాదాతో తమ్ముడిని

# హత మార్చిన అన్న

**-రెండు సవత్సరాల నుండి భు వివాధం**

**పార తో దాడి చికిస్త్స పోందుతు మృతి**

**-ములరాంపుర్ లో గ్రామంలో విషాదం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (22) :** భూ తగదా తో తమ్ముడిని హతమార్చిన ఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని మూలరాంపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలిసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గూడ గంగాధర్ (43) పెద్దనాన్న కొడుకు అయిన గూడ రవి (36) అను వారికి గత రెండు సంవత్సరాలుగా 12 గంటల వ్యవసాయ భూమి విషయంలో తరుచు గొడవలు జరుగుతుండగా జున్ 09 రోజున సాయంత్రం సమయంలో గూడ గంగాధర్ అను వ్యక్తి అతని పొలంలో ఒడ్డులు చెక్కుతూ అతని హద్దు దాటి గూడ రవి యొక్క ఒడ్డును చెక్కుతుండగా అలా ఎందుకు చెప్తున్నావని నడవడానికి దారి ఉండదు అని అడిగినందుకు అతని చేతిలో గల పారతో గూడ రవి ని అన్న గుడ గంగాధర్ విచక్షణారహితంగా అతని మొహం పై , తలపై పారతో దాడి చేయగా రవిని చికిత్స నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లిగ మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి

-2లో

# గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**-జగిత్యాల ఎమ్మెల్యే**

**డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 22:** జగిత్యాల నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం గ్రామంలో రూ. 1 కోటి 80 లక్షలతో, చర్లపల్లి గ్రామంలో రూ. 15లక్షలతో, మోరపల్లి గ్రామంలో రూ.45 లక్షలతో, జగిత్యాల అర్బన్ మండలంలోని అంబారీపేట గ్రామంలో రూ.25లక్షలతో, హస్నాబాద్ గ్రామంలో రూ.30లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం హస్నాబాద్ గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంతో పాటు గ్రామాలను సమానంగా అభివృద్ధి చేసి, ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. అర్హులైన లబ్ధిదారులకు విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హాయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.21వేల కోట్లతో రైతు రుణమాఫీ అమలు అయిందని, రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిగా మహిళ శక్తి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రామ్మోహన్, శ్రీనివాస్, ఎంపిడివోలు విజయలక్ష్మి, రమాదేవి, ఎంపివోలు వాసవి, రవిబాబు, డిఈ మిలింద్, నాయకులు రవీందర్ రెడ్డి, బాలముకుందాం, మహేశ్వర్ రావు, నారాయణ రెడ్డి, రాజేశ్వర్రెడ్డి. దుమాల రాజ్కుమార్, కట్ట రాజేందర్, మల్లారెడ్డి, బోనగిరి నారాయణ, గంగాధర్, లక్ష్మణారావు, తిరుపతి, వెంకటేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల సమస్యలు తెలుసుకునేందుకు

# అధికారులకు సైన్ లాంగ్వేజీలో శిక్షణ

**-కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 22:** దివ్యాంగుల సమస్యల్ని, భావాన్ని అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు సైన్ లాంగ్వేజి ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం పరిధిలోని కలెక్టరేట్ లో గల ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో అధికారులకు "బేసిక్ ఇండియన్ సైన్ లాంగ్వేజి" శిక్షణను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల్ని, వారి భావాన్ని సరిగ్గా అర్థం చేసుకునేందుకు సైన్ లాంగ్వేజి ఉపకరిస్తుందని అన్నారు. అందుకే జిల్లా జిల్లాలో మొదటగా జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏడు రోజులపాటు సాగే ఈ శిక్షణ రోజుకు రెండు విడతలుగా ఉంటుందని అన్నారు. తదుపరి అన్ని పాఠశాలలు, భవిత కేంద్రాల సిబ్బందికి, ఆరోగ్యశాఖ అధికారులకు సైన్ లాంగ్వేజి శిక్షణ ఇస్తామని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు, ప్రయోజనాలను వారికి చెందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు. సైన్ లాంగ్వేజి నేర్చుకొని వారి విన్నపాలను సరిగ్గా అర్థం చేసుకోవచ్చని, తద్వారా వారి సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ అంధుల

-2లో

## శ్రీపాద స్మారక బస్ షెల్టర్ నిర్మాణానికి మెటీరియల్ అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 22 :** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో జరుగుతున్న స్వర్గీయ శ్రీపాద స్మారక బస్ షెల్టర్ నిర్మాణానికి మెటీరియల్ అందజేసినట్లు దాసరి శివ తెలిపారు. లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ ఇటుకలను కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైనాల రాజు సిమెంట్ బస్తాలను అందజేయగా దుద్దిల్ల కుటుంబం పై అభిమానంతో అందజేసినందుకు గాను వారికి ఈ సందర్భంగా దాసరి శివ ధన్యవాదాలు తెలిపారు. కాగా మరికొందరు దాతలు ఈ బస్సు షెల్టర్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని శివ తెలిపారు. పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత స్పీకర్ శ్రీపాదరావు స్మారక బస్టాండ్ ఏర్పాటు చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని శివ పేర్కొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని రామగిరి పోలీసులు పిలుపునిచ్చారు. మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ పన్నూరు చౌరస్తాలో సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని రామగిరి పోలీస్ లు అన్నారు. మండలం పన్నూర్ చౌరస్తా వద్ద ఎస్ఐ టి . శ్రీ నివాస్ ఆదెశాల మేరకు పోలీస్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి కోత్త యూప్ ఎద్దైన మీ మొబైల్ లో వచ్చిన్నాట్లు అయితె వెంటనె దానిని ఓపేన్ చెయ్యకుండా తొలగించాలని, సూచించారు. ఈ మధ్య కాలంలో అనెక కేసులు నమోద్ కావటం జరిగిందని, వారు తెలిపారు. ఎటిఎం లో తమ పిన్ ను ఎవరికి చేప్పటం గాని చుపించాటం చెయటం మంచిది కాదని, అన్నారు. ఎఎస్ఐలు షేర్ అలీ, లక్ష్మీనారాయణ, లకన్,పోలీస్ సిబ్బంది కుమారస్వామి పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు తెలుసుకునేందుకు అధికారులకు సైన్ లాంగ్వేజీలో శిక్షణ

**మొదటి పేజీ తరువాయి...** ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, భవిత కేంద్రాలను అధికారులు సందర్శించాలని అన్నారు. నేర్చుకున్న సైన్ లాంగ్వేజితో అక్కడి పిల్లలతో సంభాషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భూతగాతో తమ్ముడిని హత మార్చిన అన్న

**మొదటి పేజీ తరువాయి...** తరలించి చిక్సిత్స అందించారు. దాడీ జరిగిన రోజున రవి భార్య గూడ రజిత ఫిర్యాదు మేరకు ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్ హత్యాయత్నం కేసు నమోదు చేశారు. చికిత్స పోందుతున్న రవి సోమవారం మనోరమ హాస్పిటల్ నుండి నిజామాబాద్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలిస్తుండగా సాయంత్రం సమయంలో మృతిచెందగా అతని భార్య రజిత ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసుకున్నారు. మంగళవారం దాడిజరిగిన సంఘటన స్థలాన్ని మెట్ పల్లి సీఐ వి అనిల్ కుమార్ , ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ పరిశీలించినారు. రవి మృతి తో గ్రామం లో విశాదం చాయలు నెలకున్నాయి.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే

# కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం


**మొదటి పేజీ తరువాయి....** గెలిచిన వెంటనే రాఘవపూర్ శివారులో ముస్లిమ్ స్మశాన వాటికకు రెండు ఎకరాల స్థలం మంజూరు చేయించానని, త్వరలోనే ఆ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని, ఇందిరమ్మ ఇండ్లలో నిరుపేద మైనార్టీ సోదరులకు కేటాయించి ఇందిరమ్మ ఇంట్లో నిర్మించి చేస్తామని తెలిపారు. అనంతర%శీ% కంప్యూటర్ శిక్షణ కేంద్రం లో ఉత్తీర్ణులైన పిల్లలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం మీర్జా అహ్మద్ బేగ్, మోహిద్ బేగ్ లు మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల పట్ల సానుకూలంగా ఉందని, మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ బే గ్ కుటుంబ సభ్యులు,జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు ఎంఏ మోహిద్, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, సయ్యద్ మస్రత్, హది, అక్బర్ అలీ, మడిపల్లి సజు(బిఎండి) తబ్రెజ్, అస్లాం, శ్రీమాన్, గోపగాని సారయ్య గౌడ్, ట్రాన్స్కో ఎస్ ఈ బొంకూరి సుదర్శన్, బొంకూరి రవీందర్, ముస్తాక్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పతాక దినోత్సవం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22.:** జాతీయ పతాక దినోత్సవాన్ని ఐక్యతతో, దేశభక్తితో జరుపుకున్న లయన్స్ క్లబు సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. జాతీయ పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి కి చెందిన రీజియన్ 9 జోన్ చైర్‌పర్సన్ లయన్ జి. సునీత ఉత్సాహభరిత నాయకత్వంలో ఓ వైభవమైన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రామగుండం మగువ, రామగుండం శ్రీకారం మరియు కమాన్‌పూర్ లయన్స్ క్లబుల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మూడు క్లబుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి మరియు సభ్యులు అందరూ ఏకతాటిపై నడుచుతూ, జాతీయ గౌరవాన్ని చాటుతూ దేశభక్తిని ప్రజల్లోకి పంచేందుకు చురుకుగా పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన మొదటి ఉప జిల్లా గవర్నర్ లయన్ మోర భద్రేశం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన లయన్ జి. సునీత ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి రీజియన్ చైర్‌పర్సన్ లయన్ కె. రాజేందర్, జి ఎం టి కోఆర్డినేటర్ లయన్ బి. రామస్వామి, మార్కెటింగ్ కోఆర్డినేటర్ లయన్ శగెంటి నరేష్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ లయన్ సోమవారపు లావణ్య కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ చౌడవరపు లింగమూర్తి లయన్స్ క్లబ్ సభ్యులు సాయి శంకర్ అన వేణి లక్ష్మీరాజ్యం మాటేటి కుమార్ గుమ్మడి అంజయ్య పటేల్ హాజరై, దేశభక్తి స్ఫూర్తిని మరింతగా ఉత్తేజించారు. ఈ కార్యక్రమం జాతీయ పతాకాన్ని గౌరవించడంలో సమాజాన్ని ఐక్యంగా మేల్కొలిపింది. దేశం పట్ల గౌరవం, ఐక్యత మరియు గర్వాన్ని మరింత బలోపేతం చేసింది.

## బ్రిటీష్ పాలకులకు సింహ స్వప్నం చంద్రశేఖర ఆజాద్



భారత స్వాతంత్ర ఉద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆజాద్ గర్వించదగ్గ అసహాయ శూరుడు, అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఆయన “పండిత్‌జీ”గా కూడా పిలువ బడ్డాడు. 1857 తరువాత సాయుధ పోరాటం చేసిన వీరుల్లో మొట్టమొదటి వాడు, దేశ ప్రజల రక్షణ కోసం ధర్మ యుద్ధమే సరైనది గట్టిగా నమ్మినవాడు ఆజాద్. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా, బాబ్రా గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించాడు. ప్రాథమిక విద్యను సొంత గ్రామం లోనే పూర్తి చేసి, తర్వాత వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించాడు. ఆయన చిన్నప్పటి నుంచి హనుమాన్ భక్తుడిగా ఉండేవాడు. 1919 లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘట నతో తీవ్రంగా కలత చెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మా గాంధీ నడిపిన సహాయ నిరాకరణ ఉద్యమం లో చురుగ్గా పాల్గొన్నాడు. ఈ ఉద్యమం లో పాల్గొన్న నేరానికి తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యాడు. విచారణ సందర్భంగా కోర్టులో ఆయనను విచారి స్తున్న బ్రిటిష్ న్యాయాధికారి ఖరేఘా ట్‌కు ఆ బాలుడిచ్చిన సమాధానంతో మతి పోయింది. వాస్తవానికి తన పేరు ‘ఆజాద్’ అని, తన తండ్రి పేరును ‘స్వతంత్రం’, తన నివాసం ‘జైలు’ అని చెప్పాడు.

## డీఎస్పీ మహేష్ కుటుంబానికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 22 :** కరీంనగర్ పీటీసీలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన మహేశ్ బాబు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు. కరీంనగర్ లోని కట్టరాంపూర్ లో ఉన్న వారి నివాసానికి వెళ్లిన వెలిచాల రాజేందర్ రావు హుజురాబాద్ ఏసిపి మాధవి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డీఎస్పీ మహేష్ చిత్రపటానికి రాజేందర్ రావు పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మృతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహేష్ ఆకస్మిక మృతి పట్ల తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని, మంచి పోలీస్ ఆఫీసర్ గా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని రాజేందర్రావు పేర్కొన్నారు. మహేష్ తన తండ్రి జగపతిరావు, తమ కుటుంబంతో ఆత్మీయంగా మెలిగేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు ఆర్ష మల్లేశం, ఆకుల నరసన్న, పిట్టల లింగయ్య, కట్ల సతీష్, కోడూరి రవీందర్ గౌడ్, అనంతుల రమేష్, పడిశెట్టి భూమయ్య, జక్కని ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా జాగ్రత్తలు - కార్మికుల ప్రాణానికి రక్ష

**-జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 22 :** విద్యుత్ సంస్థ లో పని చేసే ప్రతీ కార్మికుడు విధిగా భద్రతా ప్రమాణాలు పాటిస్తే తమ ప్రాణాలకు శ్రీరామ రక్ష అని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకొని లైన్లలో పనులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం ఉద్బోధించారు.మెట్ పల్లి లో మంగళవారం మల్లాపూర్, మెటుపల్లి రెండు సబ్ డివిజన్ల విద్యుత్ సిబ్బంది కార్మికులకు భద్రతా ప్రమాణాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులకు ఉపక్రమించే ముందు ప్రతీ కార్మికుడు హెల్మెట్, సేఫ్టీ బెల్ట్, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్, ఇండక్షన్ టెస్టర్ తప్పనిసరిగా వాడాలని, జగిత్యాల జిల్లాను విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా రూపుదిద్దాలని, తమ ప్రాణాలే కాకుండా ఇతరుల ప్రాణాల రక్షణకు కంకణం కట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎవరైనా రక్షణ జాగ్రత్తలు తీసుకోనట్లు ఫోటో పంపిస్తే రూ.3 వేల జరిమాన వారి జీతం నుండి కోసి ఎన్పీడీసీఎల్ చారిటీ అకౌంట్ కు విరాళంగా పంపుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మెట్ పల్లి డీఈ మధుసూదన్, డీఈ టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్ గంగారాం, ఏడీఈ మనోహర్, ఏఈలు రవి, ప్రదీప్, అజయ్, వినీత్, సతీష్, సంతోష్, కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లూరు మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 22 :** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్‌ను మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలపై ఆరా తీశారు. పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిజిటల్ తరగతుల్లో విద్యార్థులతో కలిసి పాఠాలను వినిపించారు. విద్యార్థులు ప్రయాణించే బస్సులపై చర్చించగా, ప్రస్తుతం ఒకే బస్సు నడుస్తుండగా, రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ డిపో మేనేజర్‌తో సంప్రదించి మరో బస్సు ఏర్పాటు చేయాలని సూచించారు.పాఠశాలలో ఎలక్ట్రిసిటీ సమస్యపై సంబంధిత ఏఈతో మాట్లాడారు. హాస్టల్‌లోని వాటర్ మరియు టాయిలెట్స్ సమస్యపై స్పెషల్ ఆఫీసర్ రజిత తో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



కోరుట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ



**చురకలు విలేకరి, రాయికల్, జులై 22 :** రాయికల్ పట్టణం ఇంద్రనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు రాయికల్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు విక్రమ్ మంగళవారం నోటు బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గంగాధర్,సతీష్,ట్రస్టు సభ్యులు మల్లేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జులై 22 :** మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మెట్ పల్లి పట్టణ, మెట్ పల్లి మండల, ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 29 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రూ.5,68,500 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఆత్మకూర్ మాజీ సర్పంచ్ చౌట్‌పెల్లి అంజయ్య, బండ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 22 :** జగిత్యాల పట్టణానికి చెందిన పాత్రికేయులు ఎండి.జహీరోద్దీన్ కు ఇటీవలే గుండె శస్త్ర చికిత్స జరుగగా ఆయనను మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు టీవీ సూర్యం తదితరులున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, కోరుట్ల, జూలై 22 :** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పట్టణానికి చెందిన 24 లబ్ధిదారులుకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా రూ. 4,56,500 విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి వైద్య చికిత్సలు అందించడంలో సీఎంఆర్ఎఫ్ ముఖ్యపాత్ర పోషిస్తోందని,బాధితుల ఆరోగ్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## జాతీయ జెండా దినోత్సవం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూలై 22 :** మెట్ పల్లి లయన్ క్లబ్బు వారి ఆధ్వర్యంలో జాతీయ జెండా దినోత్సవం పురస్కరించుకొని మెట్పల్లి పట్టణ ఆరపేట ప్రైమరీ స్కూల్లో జాతీయ జెండా దినోత్సవం జాతీయ జెండాలను పట్టుకొని విద్యార్థులు లయన్స్ క్లబ్ సభ్యులు వీధులలో ర్యాలీ తీశారు స్కూల్ నోట్ బుక్స్ పెన్నులు కంపాక్స్ బాక్సులు పంపిణీ చేశారు.అనంతరం అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రతి సంవత్సరం జాతీయ జెండా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటామని అలాగే మెట్టుపల్లి లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమంలో ముందు ఉంటుందని గతంలో కూడాప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ లో ఫ్యాన్లు వాటర్ ఫిల్టర్ు హాస్టల్లో బెడ్ షీట్లు వంటి పంపిణీ కార్యక్రమాలు చేశాయని అలాగే ఈరోజు విద్యార్థులకు పెన్నులు కంపక్ బాక్సులు స్టడీ సామాగ్రి ఇవ్వడం జరిగిందని ర్యాలీగా గ్రామ వీధులలో తిరంగా యాత్ర చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు, కార్యదర్శి జైపాల్ రెడ్డి , కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్, జోన్ చైర్మన్ పోలీస్ శ్రీనివాస్ , మర్రి భాస్కర్, ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, బొమ్మల శివ, ఆల్ రౌండర్ గంగాధర్ , లయన్స్ క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థిని లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జూలై 22 :** టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు అమ్మక్కపేట గ్రామానికి చెందిన కొండా రాజశేఖర్ కి సీఎం సహాయ నీది చెక్కును అందజేసిన కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్,ఇబ్రహీంపట్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,ఇబ్రహీంపట్నం మండల ఫిషర్మన్ అధ్యక్షులు మగ్గిడి నందం తదితరులు ఉన్నారు.

## పరుగు పందెంలో జిల్లా మొదటి స్థానం ఎస్ మణిచందర్




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూలై 22 :** శ్రీ విజయ సాయి సెంటర్ హై స్కూల్ వారి విద్యార్థి జగిత్యాల అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వెయ్యి మీటర్ల పరుగు పందెంలో జిల్లా మొదటి స్థానం సాధించిన శ్రీ విజయ సాయి హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి ఎస్ మణిచందర్ ఆగస్టులో రాష్ట్రస్థాయిలో జరిగే అథ్లెటిక్స్ లో ఈరోజు ఎంపికైన సందర్భంగా హై స్కూల్ ఆవరణలో కరస్పెండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ అభినందిస్తూ శాలువాతో సన్మానం చేశారు. కరస్పెండెంట్ మాట్లాడుతూ క్రీడారంగంలో ఉన్నత స్థానానికి వెళ్లాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ పి ఈ టి భవాని మధు విజయ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సోషల్ మీడియాలో పరిచయం...

# పెళ్లి పేరుతో మైనర్ బాలిక కిడ్నాప్

**-మైనర్ బాలికను కిడ్నాప్ కేసులో యువకుడి అరెస్టు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 22 :** జగిత్యాల జిల్లా బీరపూర్ మండలానికి చెందిన ఓ మైనర్ బాలికను ఇన్స్టాగ్రామ్ ద్వారా సవీద్ ఖాన్ అనే యువకుడు పరిచమయ్యాడు. సదరు మైనర్ బాలికను పెళ్లి చేసుకుందామని నవీద్ ఖాన్ పిలిచి హైద్రాబాద్కు తీసుకెళ్లాడు.మైనర్ బాలిక తల్లిదండ్రులు బీర్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేశారు. మైనర్ బాలికను పెళ్లి పేరుతో హైద్రాబాద్కు తరలించి కిడ్నాప్ చేసిన నవీద్ ఖాన్ ను మంగళవారం బీర్పూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడైన నవీద్ ఖాన్ ను కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు జగిత్యాల రూరల్ సీఐ దామోర సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాను సమాజహితం, వ్యక్తి జ్ఞానం కోసం వినియోగించాలన్నారు. సోషల్ మీడియా ద్వారా కొందరు ఆకతాయిలు మైనర్ బాలికలను ట్రాప్ చేస్తున్నారని, ఇలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.పిల్లలు వాడుతున్న సోషల్ మీడియా పట్ల వారి తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.



# పెట్రోల్ బంక్ వద్ద స్థల యజమానుల ధర్నా

**చురకలు విలేకరి, కోరుట్ల, జూలై 22 :**
కోరుట్ల పట్టణంలోని శ్రీ రాజ రాజేశ్వర పెట్రోల్ బంక్ ఎదుట మంగళవారం స్థానికస్థల యజమానులు ధర్నాకు దిగారు.లీజు కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా తమ స్థలాన్ని ఖాళీ చేయకపోగా,బంక్ నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించారు. గతంలో చేసుకున్న లీజు ఒప్పందం ముద్రతో ముగిసినా, బంక్ యాజమాన్యం ఆ స్థలాన్ని వదలకపోవడంతో పాటు, వివిధ రకాల మానసిక ఒత్తిడికి గురిచేస్తూ, భద్రతా సిబ్బంది ద్వారా బెదిరింపులకు దిగుతున్నారని పేర్కొన్నారు.ధర్నాలో పాల్గొన్న వారు స్థానిక అధికారులు, పోలీస్ శాఖ తక్షణమే జోక్యం చేసుకుని తమ హక్కులను పరిరక్షించాలని, లీగల్ లీజు ముగిసిన స్థలాన్ని తక్షణం ఖాళీ చేయించాలంటూ డిమాండ్ చేశారు. పోలీసుల రాకతో పరిస్థితి కొంతసమయం ఉద్రిక్తంగా మారినా, అధికారులు ఇరు పక్షాలతో చర్చించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూలై 22 :** కొడిమ్యాల మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పూర్వ విద్యార్థుల 1981-1982 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం 43 సంవత్సరాల తర్వాత కొడిమ్యాల అక్షయ గార్డెన్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు హాజరై ఆనాటి తీపి గుర్తులుగుర్తు చేసుకుంటూ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. కొడిమ్యాల పాఠశాలలో చదవడం వల్లే అందరూ ఉన్నత స్థాయిలో ఉన్నామనిపూర్వ విద్యార్థులు పేర్కొన్నారు అందరూ వారి కుటుంబ నేపథ్యాలను పరిచయం చేసుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పాఠశాల ఆవరణలో కలియతిరిగారు. ఆనాటి అటెండర్ మోహన్ ను ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్

**చురకలు విలేకరి, మెట్పల్లి,జూలై 22 :** ఇటీవలే మెట్ పల్లీ నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన నీత మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేశారు.నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన నీత ను ఎమ్మెల్యే సంజయ్ అభినందించారు.



## దాశరథి సాహిత్యం తెలంగాణకు మణిహారం

**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 22 :** దాశరథి సాహిత్యం తెలంగాణకు మణి హారమని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు.తెలంగాణ కవి,నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని చాటి చెప్పిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ దాశరథి సాహిత్యం ముందు తరాలకు ఆదర్శమని, ఆనాడు నిజాం నిరంకుశ పాలనపై తన రచనలతో ప్రశ్నించిన కవి కేసరి దాశరథి, నేడు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా శత జయంతి వేడుకలు నిర్వహించడం హర్షణీయమని కొనియాడారు. దాశరథి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కవులు దాశరథి సాహిత్యం పై కవితాగానం ఆలపించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అడ్మిన్ అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి,ములస్తం లావణ్య, మద్దెల ప్రభాకర్, ఓదెల గంగాధర్,సవిత కంకటి,రుద్రాంగి రాధ, రుద్రాంగి రమాదేవి, రుద్ర మాణిక్యం,డాక్టర్ శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, జూలై 22 :** కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ జాతీయ పతాకం గురించి విద్యార్థులకు వివరించారు. మన జాతీయ పతాకాన్ని 1947 జూలై 22న అధికారికంగా ఆమోదించడం జరిగిందని, ఈ జెండా మన గర్వాన్ని, ఐక్యతను ప్రతిబింబించేలా ఉంది అని ఆయన పేర్కొన్నారు. పింగళి వెంకయ్య రూపొందించిన ఈ జెండాలోని మూడు రంగుల ప్రాధాన్యతను, మధ్యలో ఉన్న అశోక చక్రం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ జాతీయ చైతన్యాన్ని రేకెత్తించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపన్యాసం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ని కలిసిన మెట్పల్లి కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి,జూలై22 :** హైదరాబాద హైదరాబాద్ సచివాలయంలో లిరాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రవర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని టీపీసీసీ డెలిగెట్ సుజిత్రావుతో మర్యాద పూర్వకంగా కలిసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మొగిలిపేట మాజీ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్,ముత్యంపేట వీడీసీ చైర్మన్ దామ రాజేష్,వీడీసీ వైస్ చైర్మన్ ముసా చిన్న రాజాం,వంగ అశోక్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో బోనాలు,గోరింటాకు సంబరాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూలై 22 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లో మంగళ వారం ఉపాధ్యాయులు, విద్యా ర్థులు బోనాలు, గోరింటాకు సంబరాలు ఘనంగా జరుపుకు న్నారు.విద్యార్థులు అమ్మవారు, పోతారాజు వేశాలతో బోనాలు ఎత్తుకొని చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు, ఉపాధ్యాయులు మెహింది ధరించి గోరింటాకు ఉత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణప్ర సాద్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ప్రతీకగా నిలిచిన ఆషాడమాస బోనాల పండుగ గురించి విద్యా ర్థులకు అవగాహన కల్పించడం కోసం పాఠశాలలోఈకార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. శారీ రక రుగ్మతలునివారించడంలో ఔషదంగా పనిచేసే గోరింటాకు గురించి విద్యార్థులకు అవగాహ న కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి ని,విద్యార్థులు,ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడే రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూలై 22 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామానికి బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వస్తున్నట్లు సంబం ధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల హత్యకు గురైన సల్లూర్ మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్నట్లు వారు తెలిపారు.



## దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జూలై 22 :** ఇబ్రహీంపట్నం మండలంలోని ములరాంపూర్ గ్రామానికి చెందిన గూడ గంగాధర్, గూడ రవిల మధ్య గత కొన్నేళ్లుగా భూతగదాలు జరుగుతున్నాయి. జులై 9న గూడ గంగాధర్ తన పొలం ఒడ్డు చెక్కుతుండగా తన హద్దు దాటి గూడ రవి పొలం హద్దు చెక్కుతుండగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. గూడ రవి పారతో గూడ గంగాధర్ పై దాడి చేయగా గంగాధర్ గాయాలపాలు కాగా మెట్పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్లోని ఓ ఆస్పత్రికి తరలించగా గంగాధర్ చికిత్స పొందుతూ జులై 21న మృతి చెందాడని, మృతుని భార్య గూడ రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

# ప్రధాన చౌరస్తాల్లో షీ టీం నిరంతరం నిఘా

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22 :** ప్రధాన చౌరస్తాలో స్వీట్ డ్రీమ్ నిరంతరం నిఘా ఉంటుంది అని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో మంథని లోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల




రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళల కు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు ,హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఇంచార్జి హెడ్ మాస్టర్ కొమురయ్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎంను విమర్శంచే స్థాయి నర్సాగౌడ్‌కు లేదు

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు లేని ప్రోటో కాల్ మాకెందుకు**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 22 :**

తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి రౌడీ సీటర్ మాజీ సర్పంచ్ బాల్‌రాజ్ నర్సాగౌడుకు లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ నాయకులు ఎడ్ల రాజ్ కుమార్,రోడ్డ రామచంద్రం బాలు యాదవ్,ఎండి హైమద్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విచక్షణ రహితంగా దూషించిన బండ లింగంపల్లి రౌడీషీటర్ మాజీ సర్పంచ్ బాలరాజు నర్సా గౌడ్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్కు



వెళ్లి ఎస్సై రాహుల్ రెడ్డికి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదవులను కాపాడు కోవడం కోసం నర్సాగౌడ్ లాంటి రౌడీ సీటర్లు చోట మోటా గాళ్ళు సీఎంస్థాయి నేతలపై స్థాయికి మించి ఆరోపణలు విమర్శలు చేస్తున్నారని వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు.ప్రోటో కాల్,,,, ప్రోటోకాల్,,,,,అంటూ రాద్ధాంతం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెనుక ముందు చూసి మాట్లాడుదూ నేర్చుకోవాలని జిల్లాలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు లేని ప్రోటోకాల్ మా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి మాకు ఏందుకని వారు ప్రశ్నించారు.గ్రామ సర్పంచిగా మీ అమ్మతోపాటు తాను మూడు పర్యాయాలు విడతలవారీగా సర్పంచ్ పదవిలో ప్రోటోకాల్ తుంగలో తొక్కి కొనసాగ లేదా అని వారు ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రుల సహకారంతో బండ లింగంపల్లి గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని వారు గుర్తు చేస్తూ అది నిరూపిం చడానికి తాము సిద్ధమని వారు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీతో ఎంతో అభివృద్ధి చెందిన నువ్వు ప్రస్తుతం పార్టీకి సున్నం పెడుతున్నావన్నారు. గతంలో కాళ్లకు చెప్పులులేని బిఆర్ఎస్ పార్టీ లీడర్లు ప్రస్తుతం కార్ల మీద తిరుగుతున్నారని గతంలో ఇల్లు లేని వారు మూడు నాలుగు అంతస్తుల బిల్డింగులు కట్టారని ఈ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి కేటీఆర్ లతో పాటు ఈ ప్రాంత నాయకులు విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్ల కొలది రూపాయలు కూడగట్టుకున్నారని ఈ విషయం ఈ ప్రాంత ప్రజలకు తెలుసునన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన నాయకులపై అధికారులకు ఫిర్యాదు చేసి త్వరలోనే సమగ్ర విచారణ జరిపించి అవినీతి సొమ్మును కక్కించి జైల్లో పెట్టిస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ఖబర్దార్ అని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ మల్లారెడ్డి, బండారి బాల్రెడ్డి,హిమాం బాయ్ , చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజ్ రమేష్ గౌడ్, ఉప్పుల రవి,చెరుకు ఎల్లయ్య యాదవ్, సిరిపురం మహేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తాను మరణిస్తూ.. ఇద్దరికి వెలుగులు పంచాడు...

**- కుటుంబంలో విషాదం నింపిన రోడ్డు ప్రమాదం**

**- రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి**

**- నేత్రదానం చేసిన కుటుంబం**

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22 :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు, తాను మరణిస్తూ... ఇద్దరికి వెలుగులు ప్రసాదించాడు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ మెటీరియల్ గేట్ సమీపంలో సుభాష్ నగర్ కు చెందిన బోయిని యశ్వంత్(19) అనే యువకుడు,



ఎన్టీపీసీలోని సోలార్ ప్లాంటులో పని చేస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి ఎన్టీపీసీ ఆటో నగర్ ప్రాంతంలో రాజీవ్ రహదారి రోడ్డు దాటుతుండగా, లారీ ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటిన చికిత్స కోసం గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. యశ్వంత్ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. యశ్వంత్ నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. బిడ్డను కోల్పోయిన దుఃఖంలో ఉన్న తల్లి లక్ష్మీ, సోదరి వర్ణిక, సోదరుడు వేణు స్పందించారు. జశ్వంత్ నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. దీంతో యశ్వంత్ నేత్రాలను ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు, రామగుండం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పి. మల్లికార్జున్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్ తదితరులు అభినందించారు. యశ్వంత్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

**-శాకాంబరి అవతారంలో శ్రీ దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 22 :** వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ,,, మహిళలు శాకాంబరి అవతారంలో భక్తిశ్రద్ధలతో శ్రీ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.వివిధ రకాల కూరగాయలతో రంగు రంగుల పూలతో శాస్త్ర ప్రకారం అలంకరించి శాకాంబరీ అవతారంగా కొలిచి శ్రీ దుర్గా మాతా దేవాలయంలో అర్చనలు జరుపుకున్నారు.వివిధ రకాల తీపి వంటకాలను అమ్మవారికి సమర్పించుకున్నారు.వర్షాలు సమృద్ధిగా కురువాలని పంటలు బాగా పండాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి తీర్థప్రసాదాలు వితరణ చేశారు.శ్రీ దుర్గామాత సేవకురాలు దుంపేన స్రవంతి, ఆద్వర్యులో ఈ పత్యేక పూజా కార్యక్రమాలలో, ప్రేమల,లక్మి,లత,నిర్మల,బలవ్వ ,ఉమ తదితర మహిళా భక్తులు బుద్ధిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ సరైన సమయంలో చేయండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 22 :** ప్రభుత్వం సరఫరా చేసే ఉచిత చేప పిల్లల పంపిణీ సరైన సమయంలో నాణ్యత గల పిల్లలను సరఫరా చేయాలని జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పూతర వేణి క్రాంతి కుమార్ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను కోరారు. హైదరాబాద్ లో సాయికుమార్ ను క్రాంతి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సంవత్సరంలో చెరువుల్లో వేసే ఉచిత చేప పిల్లలను వెంటనే పంపించాలని కోరారు. దీనికిగాను సాయికుమార్ సానుకూలంగా స్పందించారు.

## నేటి మొక్కలే రేపటి వృక్షాలు

**-ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 22 :** నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా మారుతాయి అని ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు.మంగళవారం పాలకుర్తి మండలం గుడిపల్లి లో వన మహొత్సవ కార్యక్రమం ఎక్సైజ్ ఎస్ ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం గుడిపల్లి గ్రామంలో చెరువుకట్ట వద్ద వనమహొత్సవ కార్యక్రమంలో భాగంగా ఖర్జూర మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తన మహొత్సవ కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి ఏపీఓ కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్ లతొ గీతా కార్మికులతో కలిసి మొక్కలునాటడం జరిగిందని రామగుండం ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఒ కొమురయ్య,పంచాయతీ కార్యదర్శి సంతోష్,గుడిపల్లి గౌడ సంఘం ప్రెసిడెంట్ లింగయ్య గౌడ్,వైస్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్,అంజయ్య గౌడ్,మల్లేష్ గౌడ్,అన్వేష్ గౌడ్,ఎక్సైజ్ సిబ్బంది ప్రసాద్,ఖదీర్,శ్రావణ్, రాజు,రాజ్ కుమార్,గీత పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన

**-గతంలో అభివృద్ధికి నోచుకొని పెద్దపల్లి ప్రధాన ఆసుపత్రి**
**-త్వరలో ప్రభుత్వ దవాఖానలో ఏం.ఆర్.ఐ సేవలు కూడా ప్రారంభిస్తాం**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి మొదటిసారిగా ప్రభుత్వం తరుపున ఉచితంగా కళ్ళద్దాలను ఆసుపత్రి సూపరిండెంట్ మరియు సిబ్బందితో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తునందుకుగాను సూపరిండెంట్ ని మరియు వైద్యులను ఎమ్మెల్యే విజయరమణరావు అభినందించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా పనిచేస్తుందని అన్నారు. మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతనమైన వైద్య పరీక్షలు మరియు శస్త్ర చికిత్సలు అందిస్తూ పేద కుటుంబాలకు సహాయసహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు తగ్గకుండా ప్రభుత్వ ఆసుపత్రి అన్ని విధాలుగా సేవలను అందిస్తూ పేదవారికి వైద్య ఖర్చులు లేకుండా చేస్తున్నామని గుర్తుచేశారు. మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయమైన మార్పులు చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు మరియు నియోజవర్గ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి శస్త్ర చికిత్స గాని, డయాలసిస్, చర్మ వైద్యం, ముక్కు, నోరు, గొంతు మరియు చిన్న పిల్లల వైద్యం అలాగే నవజాతి శిశువుల కోసం మెరుగైన వైద్య సేవలు, మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం మరియు గర్భిణీ స్త్రీలకు అధిక ఖర్చుతో కూడిన తిఫ్ఫా స్కానింగ్ ను సైతం ఉచితంగా చేయడం లాంటి మరెన్నో వైద్య సేవలు ప్రభుత్వం తరుపున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, ఆర్.ఏం.ఓ, ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులకు సైకిల్ పంపిణీ

**చురకలు విలేఖరి వీణవంక జులై 22 :**

మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ మంగళ వారం వీణవంక మండలంలోని చల్లూరు మామిడాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,మండల విద్యాధికారి శోభారాణి,బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనీప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న దాదాపు 20వేల విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ సైకిళ్లను అందించడం గొప్ప విషయమన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థుల ప్రయాణ, రవాణా కష్టాలు అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ రవాణా కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన



కార్యదర్శి మాడ వెంకట్రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల సంపత్ రావు ,రాజిరెడ్డి గొడుగు వినోద్, లింగారెడ్డి, ముత్యాల రవీందర్ ,భాస్కర్, ఉడుత కుమార్,నాగరాజు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి నాని,యాదగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బంది బాధ్యతగా పని చేయాలి

**-బాగా పని చేసే వారికి తప్పక రివార్డ్స్, గుర్తింపు ఉంటుంది : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22 :** ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి సిబ్బంది బాధ్యతగా పని చేస్తూ ప్రజలలో ఒకరిగా ఉండాలి రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి జోన్ పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ పోలీస్ అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి, నేరాల నమోదు, కేసుల స్థితిగతులు, కోర్టు క్యాలెండర్, సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు. అక్రమ రవాణా, అసాంఘి కార్యకలాపాలను నిరోదించాలని సిబ్బందిని ఆదేశించారు. పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలి అని ప్రజలకు పోలీసు సేవలను వేగంగా అందించాలని సిబ్బందికి తెలిపినారు. గంజాయి రవాణా, వినియోగం నిరోదించేలా బాధ్యతగా పని చేయాలని అన్నారు. పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పని చేయాలని అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. బాగా పని చేసే సిబ్బందికి రీవార్డ్స్, ప్రోత్సాహకాలు ఉంటాయి అని తెలిపినారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సీపీ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్ఐ డి. రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్, సిసి హరీష్ ఉన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ భాస్కర్‌కు ఘనంగా సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 22 :** టీయూడబ్ల్యూజే (ఐజేయు) పెద్దపల్లి జిల్లా దాడుల వ్యతిరేక కమిటీ కో .... కన్వీనర్‌గా ఎన్నికైన సుల్తానాబాద్ సీనియర్ జర్నలిస్టు కొమురెల్లి భాస్కర్ ను మంగళవారం ప్రెస్ మిత్రులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే పాత్రికేయుల సమస్యలు తీర్చాలని తమ హక్కులకై పోరాటం చేయాలని భాస్కర్ ని యూనియన్ లో మరిన్ని పదవులు అలంకరించాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కత్తర్ల చందర్,ముంజ శ్రీనివాస్,పెగడ మధులు ఉన్నారు.

## రోడ్డు చెడిపోయిన పట్టించుకోని అధికారులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఇస్లాంనగర్‌లో రోడ్డు చెడిపోయిన అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. గత సంవత్సర కాలంగా ముస్లిం వాడలోని చాంద్ పాషా ఇంటి వెనుక ఈ రోడ్డు పూర్తిగా పగిలిపోయి వాహనదారులకు వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారింది. గతంలో పాలకులు ఉన్న సమయంలో కూడా ఈ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదు. గతంలో చీకట్లో ఎందరో ద్విచక్ర వాహనదారులు సైకిల్ పై వెళ్లేవారు డ్రైనేజీలో పడ్డ దాఖలాలు ఉన్నాయి. ఇప్పటికైనా వెంటనే గ్రామ పంచాయతీ వారు గానీ ప్రతిగాధికారి గానీ జోక్యం చేసుకొని వెంటనే మరమ్మతులు చేయాలని కోరుచున్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో పూల మొక్కలకు భలే గిరాకి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22 :** వర్షాకాలం వచ్చిందంటే చాలు తమ ఇండ్ల వద్ద ఏదో ఒక రకం పూల మొక్కలు గాని ఇతరత్రా మొక్కలు గాని పెట్టడం జరుగుతుంది. దీనికిగాను భలే డిమాండ్ తో పాటు భలే గిరాకీ ఉంటుంది. ముఖ్యంగా కోల్ బెల్ట్ ప్రాంతమైన గోదావరిఖని ఎనిమిదవ కాలనీ సెంటినర కాలనీ కమాన్ పూర్ ప్రాంతాల్లో ఆంధ్ర మరియు ఖమ్మం జిల్లాల నుండి వివిధ రకాల మొక్కలను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో విక్రయిస్తారు. ముఖ్యంగా వీరు ఆంధ్ర ప్రాంతంలో వేసవిలో నర్సరీలో పెంచి వాటిని పట్టణ ప్రాంతాలకు తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. వర్షాలు మొదలుకాగానే వీరు వివిధ పట్టణాల్లో రోడ్ల పక్కన వివిధ రకాల మొక్కలైన రంగురంగుల గులాబీల, మామిడి, కొబ్బరి, చామంతి, ఆర్కే పాంట్స్, మందార, జిల్లి పెఎస్ , వంటి మొక్కలను తీసుకురావడం జరుగుతుంది. మీరు ఆంధ్ర ప్రాంతంలో మరియు తెలంగాణలోని ఖమ్మం ప్రాంతంలో రైతులు నర్సరీలో పెంచి హెూల్సేల్ లో ఇవ్వడం జరుగుతుంది. దీంతో వేరు లారీల్లో తీసుకువచ్చి పారిశ్రామిక ప్రాంతంలో మరియు పట్టణ ప్రాంతాల్లో మొక్కలను నాటడం జరుగుతుంది.

**సీజన్లో వచ్చి మొక్కలను అమ్ముకుంటాం..**
**బొజ్జ శ్రీనివాస్.**
**మధిర,ఖమ్మం జిల్లా.**

తాము వర్షాలు కురియడం తో రైతుల వద్ద వివిధ రకాల మొక్కలను కొనుగోలు చేసి తీసుకువచ్చి తెలంగాణ ప్రాంతాల్లో వికరించడం జరుగుతుందని ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గానికి చెందిన బొజ్జ శ్రీనివాస్ తెలిపారు. సీజన్ అనంతరం తమ ప్రాంతాలకు వెళ్లి మళ్లీ యధావిధిగా తమ పనులను చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సీజన్లో కొద్దిగా గొప్ప లాభాలు తమకు చేకూరుతాయని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 22 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని ధర్మపురి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుమ్మరి తిరుపతి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయయాలని, గ్రామాల్లో బిజెపి అభిమానులను నాయకులను కార్యకర్తలను కొత్త పాత తేడా లేకుండా కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని



కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ధర్మపురి మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి బీజేపీ జెడ్పిటిసి అభ్యర్థిని గెలిపించుకోవడానికి తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్, సీనియర్ బిజెపి నాయకులు నలమాసు వైకుంఠం, కస్తూరి మురళి, ఒగేటి అంజన్న, సంగేపు గంగారం, నార్ల విజయకుమార్, రంగు శ్రీధర్, సుంకే మధుసూదన్, కామెర ప్రభాకర్, జెల్ల వినోద్, పోతురాజుల తిరుపతి, కోడగంటి కిరణ్, ఉయ్యాల వెంకటేష్, పుప్పాల శ్రీనివాస్, కోళ్ల గంగాధర్, అన్నపురపు పెద్దన్న, శ్యామల మధుకర్, కటకంచంద్రయ్య, పులిశెట్టి మహేష్, రాజకుమార్, నాయిని అశోక్, సింగం శంకర్, మధిర శశిధర్, లశెట్టి మహేష్, సుక్క సతీష్, నేరేళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారం

**-సీనియర్ సివిల్ జడ్జి అండ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిరాధిక జైస్వాల్**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూలై 22 :** మధ్యవర్తిత్వం ద్వారా వివిధ పౌర ,మరియు కుటుంబ సంబంధిత వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడమే లక్ష్యంగా మధ్య వర్తిత్వం కార్యక్రమం,మీడియేషన్ ఫర్ది నేషన్ క్యాంపెయిన్ నిర్వహించబడుతోందని సీనియర్ సివిల్ జడ్జి కం రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక




జైస్వాల్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ,రాజన్న సిరిసిల్ల అధ్యక్షురాలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి పి.నీరజ సూచనల మేరకు 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణా కార్యక్రమం కొరకు సిరిసిల్ల మరియు వేములవాడ కోర్టుల లోని ఆసక్తిగల న్యాయవాదుల జాబితాను హైదరాబాద్లోని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థకు పంపించినట్లు కార్యదర్శి రాధిక జైస్వాల్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కోర్టులలో ఉన్న కేసులు పరిష్కరించుకోవాలని,తద్వారా కోర్టులో కేసులపై ఖర్చు,సమయం ఆదా కావడంతో పాటుమానసిక ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు.ఇరు పక్షాల సమ్మతితో నిపుణుల ద్వారా సమస్యను పరిష్కరించుకొనుటకు మధ్యవర్తిత్వ కార్యక్రమం తో అవకాశము లభిస్తుందని అన్నారు.ఈ మధ్యవర్తిత్వం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లాలోని కక్షిదారులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కోరారు.

# 5 రూపాయల 50 పైసలకు ఇటుక సరఫరా

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇటుక సరఫరా ధర నిర్ణయం పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), జూలై 22 :** పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకలను ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు ఇటుక బట్టీల యాజమానులు నిర్ణయించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇటుక బట్టీల యాజమాను లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పెద్దపల్లి జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల నుంచి తక్కువ ధరకు ఇటుక



సరఫరా చేయాలని వారిని ఒప్పించడం జరిగింది.మొదటి విడత కింద పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేయగా ఇప్పటివరకు 6 వేల 18 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, 3 వేల 847 గృహాలకు మార్కింగ్ చేసి బేస్మెంట్ పనులు జరుగుతున్నాయని అన్నారు.ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 12,000 ఇటుకల అవసరం అవుతాయని, ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల యాజమాన్యుల సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి, శ్రీరాంపూర్, పాలకుర్తి, కమాన్ పూర్ మండలాల్లోని లబ్ధిదారులకు పెద్దపల్లి మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి, సుల్తానాబాద్ ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని లబ్ధిదారులకు సుల్తానాబాద్ మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి సరఫరా అవుతుందని అన్నారు.ధర్మారం మండలంలోని ఇటుక బట్టీలు ధర్మారం మండలానికి, రామగిరి , రామగుండం మండలాల్లో తయారు అయ్యే ఇటుక బట్టీల నుంచి రామగిరి మంథని ముత్తారం మంథని మండలాలకు ఇటుకల సరఫరా అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం అవసరమైన ఇటుకలను ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా ఒకేసారి లిఫ్ట్ చేయుటకు వాహన సంఖ్య తో పర్మిట్ లెటర్ ఎంపీడీవో ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను పూర్తి స్థాయిలో త్వరగా నిర్మించుకోవాలని, ఈ ప్రక్రియను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి, పిడి హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో

## మాజీ మంత్రి కొప్పులను సన్మానించిన మహిళా నాయకురాళ్లు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 22 :** తెలంగాణ బొగ్గుగని కార్మిక బి ఆర్ ఎస్ అనుబంధ సంఘం ఇన్ఛార్జీగా నియమితులైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను వెల్గటూర్ మండల మహిళా నాయకురాళ్లు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంఅందజేసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.బొగ్గుగని కార్మిక సంఘం ఇంచార్జిగా కొప్పుల ఈశ్వర్‌ను నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని అమ్మకపెట్, డబ్బ,వేములకుర్తి,గోదుర్, ములరాంపుర్,తిమ్మపుర్, వర్షకోండ గ్రామలకు చెందిన 9 మంది లబ్దిదారులు మంగళవారం కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్దిదారులకు స్దానిక నాయకుల తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి వైద్య చికిత్సలు అందించడంలో సీఎంఆర్ఎఫ్ ముఖ్యపాత్ర పోషిస్తోందన్నారు.ఈకార్యక్రమంలో అయాగ్రామల ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపైన దృష్టి సారించాలి

**-ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (22) :** యువత క్రిడలపైన దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎస్ఐ అనిల్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు ను ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈసందర్భంగా యువతను ఉదేశించి మాట్లాడుతు యువత చెడు అలవాట్లకు బానిస అవకుండా క్రీడలపై ఆసక్తి చూపించి భవిష్యత్‌లో ఉన్నత లక్షలను చేరాలన్నారు. ఈకార్యక్రమంలో పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయంలో అడ్మిషన్లు

**చురకలు విలేకరి, రాయికల్, జులై 22 :** రాయికల్ మండల పరిధిలోని ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్లో చేరడానికి స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారి ఎన్.శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఇసి గ్రూప్ నందు 10 సీట్లు, ఏం పీ హెచ్ డబ్ల్యు ఫిమేల్ గ్రూపు నందు 15 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్లో అడ్మిషన్లు పొందు విద్యార్థులు ఈనెల 23 బుధవారం కేజీబీవీ విద్యాలయానికి హాజరు కావాలన్నారు.

### 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో

# రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు

**-కాంగ్రెస్ ప్రజాపాలనలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, బీమా సౌకర్యం కల్పిస్తున్నాం**

**-దేశంలో సన్నం బియ్యం ఇచ్చే రాష్ట్రం తెలంగాణ**

**-ప్రజా ప్రభుత్వంలో ఘనంగా సంక్షేమ పథకాలు అమలు**

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్**

**పెద్దపల్లి జూలై 22 :** పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 4847 మంది నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ తిరిగి కాళ్ల చెప్పులు అరిగి అలిసిపోయారే తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 4,847 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అందులో అనుసంధానం చేస్తూ 24 వేల 770 మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే గతంలో ఉన్న రేషన్ కార్డులలో 10 వేల 715 మంది సభ్యులను జత చేయడం జరిగిందని, దీనితో నియోజకవర్గంలో మొత్తం 35 వేల 485 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అలాగే 3 వేల 289 రేషన్ కార్డు దరఖాస్తులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత టిఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు కాని ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. ప్రజలు ఘటక తినే కాలంలో స్వర్గీయ ఎన్టీ రామారావు గారు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలోని 29 రాష్ట్రాలలో, సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులను, ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తొలగిస్తూ వస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరాలంటే మళ్ళీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అన్నారు. అలాగే పెద్దపల్లి కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు గారు, మరియు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు మరియు డిఎస్ఓ, నియోజకవర్గంలోని పలువురు తహశీల్దార్లు మరియు పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణి ఒక సాధారణ ప్రసార సంస్థ కాదు, సంస్కృతి ప్రసారిణి

**-రేడియోతో గడిపిన క్షణాలు-గత తరాల తీపి గుర్తులు**

**-జూలై 23...జాతీయ ప్రసార దినోత్సవం**



**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

ఒకనాడు రేడియో అనేది గోడకు వేలాడే గడియారంలా ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండేది. అది కేవలం ఓ సమాచార సాధనం కాదు... అది ప్రతి ఇంటికి ఓ సభ్యుడు, ప్రతి మనసుకు ఓ మిత్రుడు, ప్రతి ఉదయానికి ఓ ఆరాధన. రేడియో అంటే ఓ గొంతు మాత్రమే కాదు –అది ఓ ఊపిరి, ఓ అనుబంధం.పల్లె నుంచి పట్టణం దాకా, బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు, ప్రతి వయస్సు వారికీ రేడియో ఒక్క అనుభూతి. ఆ అనుభూతిని మాటల్లో తేలికగా చెప్పలేం. అది ఒక తేట గీతంలా గుండె గదుల్లోనూ, నొప్పి నిండిన నిశ్శబ్దాల్లోనూ హత్తుకుంటూ ఉంటుంది.తెల్లవారిన వెంటనే ' ఆకాశ వాణి" అనే శబ్దంతో ప్రారంభమయ్యే రేడియో స్వరం – అది వినగానే మస్తిష్కం తేలిక పడేది.మునుపటి రోజుల్లో ఆ శబ్దం వినగానే ఇంటిలో ఉన్న వారంతా ఒక ప్రశాంత వాతావరణంలో తమ నిత్య పనులు ప్రారంభించేవారు.విందు వినోదాల వేదికగా, విజ్ఞాన వికాస మార్గంగా, ఆధ్యాత్మిక శాంతి సంకేతంగా ఈ మాధ్యమం ఆవిర్భవించింది.ప్రతి రోజు ఉదయం ఆరున్నర గంటల సమయంలో ప్రసారమయ్యే "సుప్రభాతం", "భక్తి రసార్చన","వేద పారాయణం", "తిరుమల దర్శనం" వంటి కార్యక్రమాలు భక్తి భావంతో సజీవంగా మారేవి.ఆ స్వరాల తాకిడితో ఇంటి వాతావరణం పరిశుభ్ర మయిన అనుభూతి.పల్లె వాడల్లో ,నగర వీధుల్లో ఆ స్వరాల పరిమళం వినిపించేది. ఉదయం "చక్కని మంచి మాట"అనే కార్యక్రమం ప్రసారమయ్యేది. మనోధైర్యం, జీవన సత్యాలు, నైతిక విలువల్ని స్పృశించే ఆ స్వల్ప ప్రసంగాలు గుండెకు ఓ వెలుగు. ఒక్కొక్క మాట ఒక్కొక్క జీవన సూక్తిలా మారేది.ఆ తరువాత "ఉదయ వాణి" అనే ముఖ్యమైన కార్యక్రమం– ఇందులో వార్తలు, రైతుల సమాచారం, మార్కెట్ ధరలు, ఆరోగ్య సలహాలు,జానపద గీతాలు, ప్రజలకు ఉపయోగపడే అంశాలు వినిపించేవి.దీనివల్ల ప్రభుత్వం చెప్పేది నేరుగా ప్రజల చెవుల్లోకి వెళ్లేది. ఇది నిజంగా ప్రజాస్వామ్యాన్ని బలపరిచే శ్రవణ వేదిక.ఆదివారం ఉదయాలు మరింత ప్రత్యేకమైనవి."వినోద వీణ", "ఆనంద సందేశం","అనురాగ గీతాలు" ,"జానపద పరిమళం", "భక్తి మంజరి", "ఆరోగ్య భారత్" వంటి కార్యక్రమాలు కుటుంబ సమేతంగా విందులా వినేలా చేసేవి. రేడియో చుట్టూ కూర్చుని తిండి తింటూ వినడం ఒక పండుగ అనుభూతి. ముఖ్యంగా "ఆనంద సందేశం" కార్యక్రమంలో ప్రముఖులు తమ సందేశాలను అందిస్తూ, పాటల ఎంపికతో శ్రోతల హృదయాలను అలరించేది.సాయంత్రాలు, రాత్రిళ్లకు "చిత్ర లహరి","సినిమా గాసిప్", "వినోదాల వనమాలి","సంగీత సరితా", "రసరంజని"వంటివి సంగీత ప్రియులకు ఊహకు అందని ఆనందాన్ని ఇచ్చేవి. పాటల మధ్య వ్యాఖ్యాత గళం వినడం కూడా పాటలకంటే మించి మధురంగా అనిపించేది."సంగీత సరితా"అనే కార్యక్రమం ద్వారా శాస్త్రీయ సంగీతానికి అనుబంధంగా రాగాలు, తాళాలు, కళాకారుల పరిచయాలు వినిపించేవి. "హరిదాసుల పద్యాలాపన", "భగవద్గీత ప్రవచనాలు","వేదార్థ సందేశం" వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తెల్లవారు ఝామున మనసును చల్లార్చేవి.అంతే కాదు, "పల్లె బాట" అనే గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం పల్లె ప్రజల సమస్యలు, పథకాలు, పరిష్కారాలను పరిచయం చేస్తూ, గ్రామ జీవితానికి ఓ భాష్యం లాగా వినిపించేది. వ్యవసాయం, నీటి నిర్వహణ, పేదరిక నిర్మూలన, పాడి పంటలు, బావ గారి కబుర్లు వంటి అంశాలను గ్రామీణ శ్రోతలకు చేరువ చేసింది.బాలానందం చిన్నారులకు కథలు, పద్యాలు, శ్లోకాలు, పాటల ద్వారా విజ్ఞానం అందించేది. చిన్నారుల గొంతుకలలో వచ్చే పద్యాలాపనలు మన గుండె తంతులను తాకేవి. "యువ వాణి" వయోజన యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా విశేషాలు, జీవిత మార్గదర్శకాలను అందించేది. "ప్రశ్నోత్తర ప్రాంగణం" విద్యార్థుల చక్కటి ప్రయోజనాల కోసం రూపొందించ బడిన గొప్ప కార్యక్రమం.

### ధన్‌కడ్ రాజీనామా

# స్వచ్ఛందమా? లేక వ్యూహాత్మకమా?

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**



భారత రాజ్యాంగ వ్యవస్థలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పదవుల్లో ఒకటైన ఉప రాష్ట్రపతి స్థానం నుంచి జగదీప్ ధన్‌కడ్ అకస్మాత్తుగా రాజీనామా చేయడం దేశ వ్యాప్తంగా చర్చకు దారితీసింది. 2022లో ఎన్డీఏ తరపున ఉప రాష్ట్రపతిగా ఎన్నికై, రాజ్యసభ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన, 2025 జూలై 21న తన పదవికి విరమణ చేయడం పలువురు ఆశ్చర్యానికి గురయ్యేలా చేసింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసిన రాజీనామా లేఖలో, ఆయన తన నిర్ణయానికి కారణంగా ఆరోగ్య పరమైన విషయాలనే పేర్కొనడం తెలిసిందే. అయినప్పటికీ, ఈ తక్షణ రాజీనామా వెనుక ఉన్న రాజకీయ, వ్యూహాత్మక, వ్యక్తిగత అంశాలపై అనేక వాదనలు,విశ్లేషణలు వినిపిస్తున్నాయి. జగదీప్ ధన్‌కడ్ జీవిత ప్రయాణం న్యాయవేత్తగా ప్రారంభమై రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి కేంద్ర మంత్రిగా, రాష్ట్ర గవర్నర్‌గా, ఆపై ఉప రాష్ట్రపతిగా అభివృద్ధి చెందడం గమనార్హం. ఆయన 1951 మే 18న రాజస్థాన్‌లోని జూన్‌ఝునూలో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయనకు న్యాయ రంగంపై మక్కువ పెరిగి, విద్యనభ్యసించి, 1979లో అడ్వొకేట్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. భారత సుప్రీంకోర్టు సహా అనేక హైకోర్టుల్లో న్యాయవాది సేవలు అందించారు. న్యాయపరంగా ఉన్న స్పష్టత, రాజకీయ విషయాల్లో ఉన్న అవగాహన ఆయనను కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించడానికి దోహదపడింది.1990లో జంతా దళ్ తరపున ఆయన కేంద్ర పార్లమెంటులో సభ్యుడిగా ఎన్నికై, కేంద్ర ప్రభుత్వంలో పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రిగా పనిచేశారు. అనంతరం రాజకీయంగా ఎన్డీఏ బలోపేతానికి తమ వంతు పాత్రను నిర్వహిస్తూ, రాజస్థాన్ బీజేపీకి కీలక నేతగా ఎదిగారు. 2019లో పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులై, రాష్ట్ర పాలన వ్యవహారాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం తీరును తరచూ ప్రశ్నించడం ద్వారా విభేదాలకు కేంద్రబిందువయ్యారు. రాజ్యాంగ సంబంధిత అంశాలపై గవర్నర్‌గా దిగ్విజయంగా వ్యవహరించినా, ఆయన వ్యాఖ్యలు, అధికార విధానాలు అప్పట్లో తీవ్ర చర్చలకు దారితీశాయి. పశ్చిమ బెంగాల్‌లోని ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా గవర్నర్‌గా పలుమార్లు కౌంటర్ ఇచ్చిన సందర్భాలు, తాను నియమించుకున్న వీసీ లను బంగాళా ప్రభుత్వం తిరస్కరించిన ఘటనలు, రాష్ట్రపతి వరకు వెళ్లిన సమస్యలు ఆయన గవర్నర్‌గా తీసుకున్న నిర్ణయాలకు ఉదాహరణలుగా నిలిచాయి.2022 జూలైలో ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ అభ్యర్థిగా ధన్‌కడ్ ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ శిఫారసు చేయగా, విపక్షాల నుండి మార్గరెట్ ఆల్వా పోటీలో నిలిచారు. ధన్‌కడ్ కు528 ఓట్లు లభించగా, ఆల్వా 182 ఓట్లకే పరిమితమయ్యారు. ఈ విజయం ద్వారా ధన్‌కడ్ కేంద్రం విశ్వాసాన్ని సంపాదించడమే కాకుండా, రాజ్యాంగబద్ధ పదవిలో తనదైన ముద్ర వేసే అవకాశం పొందారు.రాజ్యసభ ఛైర్మన్‌గా ఆయన పలు కీలక చర్చలను నడిపించడం, పార్లమెంటు అభ్యంతరాల సందర్భంగా సమగ్ర సమన్వయం కల్పించడం ప్రశంసనీయం. మహిళా సభ్యులను రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ ప్యానెల్లో చేర్చడం వంటి పరిణామాలు ఆయన దృష్టికోణానికి నిదర్శనంగా నిలిచాయి.అయితే 2025 మధ్య భాగానికి వచ్చేసరికి ఆయన ఆరోగ్య పరిస్థితి కొద్దిగా దెబ్బతినడం ప్రారంభమైంది. సమాచారం ప్రకారం ఆయన ఇటీవల ఢిల్లీ ఎయిమ్స్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించు కున్నట్టు తెలుస్తోంది. దీనికి తోడు అధికారిక కార్యక్రమాల నిర్వహణలో కొంత మందకడే కనిపించడంతో, ఆయన ఆరోగ్యంపై అనేక సందేహాలు మొదలయ్యాయి.ఈ నేపథ్యంలో జూలై 21న ఆయన రాజీనామా ప్రకటించగా, అది తక్షణమే అమలులోకి వచ్చింది. రాజీనామా లేఖలో ఆయన పేర్కొన్న "నిజమైన ప్రజాస్వామ్యంలో ప్రజాసేవ చేసే మార్గంలో ఆరోగ్యాన్ని రక్షించుకోవడం కూడా ఒక విధమైన బాధ్యత" అనే మాటలు,వ్యక్తిగత పరిణతి, బాధ్యతాయుత దృక్కోణాన్ని ప్రతిబింబిస్తాయి.ఈ అనూహ్య పరిణామం నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాల్లో విభిన్న స్పందనలు వినిపించాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నేత జైరాం రమేష్ ఈ రాజీనామా వెనుక 'ఇంకా పెద్ద కారణాలు ఉండే అవకాశముంది' అని వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది.ఆయన "జూలై 20 సాయంత్రం నుండి 21 మధ్యాహ్నం 4:30 వరకూ ఏదో తీవ్రమైన పరిణామం జరిగింది" అని వ్యాఖ్యానించడం రాజకీయ విమర్శలకు తావిచ్చింది. కేంద్ర ప్రభుత్వ వర్గాలు మాత్రం ధన్‌కర్ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తూ, ఆయన ఆరోగ్యానికి శుభాకాంక్షలు తెలిపారు.రాజ్యాంగ పరంగా ఉప రాష్ట్రపతి పదవి ఖాళీ అయిన నేపథ్యంలో ఆరు నెలలలోపే ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. భారత పార్లమెంటు సభ్యుల ఓట్లతో ఈ ఎన్నిక జరగనుంది. పదవీ కాలం ముగియక ముందే రాజీనామా చేసిన ఉప రాష్ట్ర పతుల చరిత్రలో ధన్‌కడ్ మూడో వ్యక్తిగా నిలిచారు.